# నవతెలంగాణ

1

# మహబూబ్‌నగర్

శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com


## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ కేంద్రంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకల్లో ఉపవాస దినాన పురస్కరించుకొని చివరి శుక్రవారం కావటంతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి. ఇఫ్తార్ విందులో హాజరైయ్యారు.ఈ ఇఫ్తార్ విందు జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి ఆధ్వర్యంలో జరిగి నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు ప్రతి సంవత్సరం రంజాన్ వేడుకల్లో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్. వెంకట్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి తోపాటు పలువురు ముస్లిం పెద్దలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ అందజేత

నవతెలంగాణ- మహమ్మదాబాద్



వేసవికాలం దృష్ట్యా పేద విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా మండల పరిధిలోని గురువారం షేక్ పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ తరఫున పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేశారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాభివృద్ధిని పెంచేందుకు. ఈఎస్ రామ్మూర్తి నేతృత్వంలో ప్రేరణ ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమాల ద్వారా 1వ తరగతి నుండి,8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, తెలుగు, ఇంగ్లీషు, గణితంలో కనీస సామర్థ్యాలు సాధించేందుకు శిక్షణ ఫౌండేషన్ తరఫున నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయన్న, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,వరలక్ష్మి, అంజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన కార్యక్రమానికి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమయంలో గ్రామీణ వైద్యులు ఊపిరి నింపింద్రు కానీ, నాడు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పది సంవత్సరాల పాటు చేసిన మోసానికి బలి అయ్యామని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మీకున్న సంబంధాలు చాలా గొప్పవని, మన బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచి పనిచేయాలని, తరతరాలుగా మనకు ఉన్న సమస్యలు పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారి విజయానికి కృషి చేయాలని ఆయన గ్రామీణ వైద్యులను కోరారు.వైద్య అధికారులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేవిధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారిని కోరుతామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ ఎం పి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, , తిరుపతి, గ్రామీణ వైద్య సేవకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు శ్రవన్ కుమార్, సురేందర్,నర్సింగ్ రావు,సిద్దేశ్వర్,శివ రాజప్ప, భూషణ్, శేఖర్,గౌస్,గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడికి సన్మానం



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు ,పార్లమెంట్ కోఆర్డీనేటర్ నూతి శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకి విచ్చేసిన సందర్భంగా వారికి పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండి మల్లేష్ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ శ్రీకాంత్ గౌడ్ ని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంపీ వెంకటేష్ ,మున్సిపాలిటీ చైర్మన్ ఆనంద్ గౌడ్ రాష్ట్ర ఓబిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ పవన్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ యాదవ్, ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్ స్థానిక కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## బాధితులపై పెట్టిన కౌంటర్ కేసులను వెంటనే ఎత్తివేయాలి



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని పగిడ్యాల గ్రామానికి చెందిన బంటు రామాంజనేయులు ముదిరాజ్ (19)గత నెల పదవ తేదీన గడ్డి మందు తాగి ఆత్మహత్యకు కారకుడైన అన్నసారం కృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని శుక్రవారం కులఅసమానతల నిర్మూలన పోరాట సమితి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే. చక్రవర్తి,సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరపాగ సైదమ్మ,అంబేద్కర్ సంఘం నాయకులు గౌరగళ్ళ కృష్ణ, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు తలారి నరేష్ తదితరులు పగిడ్యాల గ్రామంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు చెప్పిన వివరాల ప్రకారం రామాంజనేయులు గత మూడు సంవత్సరాలుగా అన్నాసారం కృష్ణారెడ్డి బోరు బండి పై జీతానికి ఉన్నాడని,రామాంజనేయులపై గత నెలలో డీజిల్ దొంగతనం ఆరోపణలతో అన్నసారం కృష్ణారెడ్డి,మన్యపురెడ్డిలు దొంగతనం ఒప్పుకోవాలని తీవ్రంగా వేధించడంతోఆత్మహత్య చేసుకున్నాడని,ఈ క్రమంలో కోపోద్రిక్తులైన గ్రామ యువకులు డెడ్ బాడీని నిందితుడు ఇంటిముందు పెట్టి నిరసన తెలిపారు.ఇదే అదునుగా బాధిత కుటుంబ సభ్యులపై,గ్రామ యువకులు 11 మందిపై కౌంటర్ కేసులు నమోదు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అంతేకాకుండా మూడు సంవత్సరాలు పనిచేసిన జీతం డబ్బులు చెల్లించలేదు.పైగా రామాంజనేయులు పై ఉన్నటువంటి మూడు ఎకరాల భూమిపై క్రాఫ్ లోను,1,50,000 జీతం డబ్బులు మొత్తం సుమారు నాలుగు లక్షలు కూడా కృష్ణారెడ్డి దగ్గరనే ఉన్నాయన్నారు.ఈ మొత్తం డబ్బులను ఎగ్గొట్టడానికి రామాంజనేయులు ని తీవ్రంగా వేధించాడని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ మొత్తం డబ్బులను ఎగ్గొట్టడానికి కృష్ణారెడ్డి పథకం ప్రకారం వేధించి ఆత్మహత్యకు కారకులయ్యారని, కనుక ఆర్థిక నేరలు,ప్రత్యక్ష హత్యకు కారకుడైన అన్నసారం కృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గోవిందు,చందన, కిష్టప్ప ,ఎర్ర మోహనకృష్ణ, కుటుంబ సభ్యులు బంటు వెంకటమ్మ ,రామంజమ్మ ,శ్రీనివాస్, ఎంపీటీసీ నీరటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం సమాజంలో విలువల పెంపుకు దోహదం

- జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సాహిత్యం సమాజంలో బాష వికాసానికి, సాహిత్య విలువలు పెంపొందించడానికి దోహదం చేస్తుందని జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని స్కౌట్స్ గైడ్స్ భవనంలో శుక్రవారం తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీక్రోధినామ సంవత్సరం సందర్భంగా ఉగాది కవి సమ్మేళనం, ఉగాది పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళా సాహిత్య సంస్థ సాహిత్య ఉపన్యాసాలు, కవి సమ్మేళనాలు, పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సాహిత్యానికి కొదువ లేదన్నారు. మహిళలు ముందుండి ఎన్నో సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు.సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ మాట్లాడుతూ పాలమూరు జిల్లా లో మహిళా సాహిత్యానికి కొదవలేదని సంస్థ నుండి ఎన్నో సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సి.శ్రీదేవి జి.శాంతారెడ్డి, అనురాధ,సక్కుబాయి వల్లభాపురం జనార్ధన, ఖాజా మైనద్దీన్, జగపతిరావు, లక్ష్మణ్ గౌడ్, పాల్గొన్నారు.



# జూరాల...నీరెలా

- మరమ్మతులకు నోచుకోని క్రస్టు గేట్లు
- 36,37 గేట్ల ద్వారా లీకేజీలు
- నిధులున్నా... మొదలుకాని మరమ్మతు పనులు
- లీకేజీలు లేకుంటే మరో 20 వేల ఎకరాలకు సాగునీరు
- ఇప్పుడు తాగునీటి సమస్య తీరేది
- జూరాలలో బురద నీటితో మూడు టీఎంసీలే



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జూరాల పూర్తి నీటి నిల్వ ఉండేది 9.68 టీఎంసీలు. అయితే పూడిక పేరుక పోవడంతో రిజర్వాయరులో కేవలం 7 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంటుంది.అయితే నీటిని నిల్వ ఉంచినా... క్రస్ట్ గేట్ల ద్వారా లీకేజీ అయ్యి ప్రతి రోజు వేల కూసెక్కుల నీరు వృద్ధాగా కిందికి పారు తోంది. గేట్లకు ఉండాలిన రబ్బును తొలగించి కొత్తవాటిని వేయాల్సింది. కొన్ని గేట్లను పూర్తిగా తొలగించి కొత్త వాటిని బిగించాల్సింది. నిధులు ఉన్నా... కాంట్రాక్టర్ల చేత పనులు చేయంచడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అలా చేయకపోవడం వల్ల 36, 37 గేట్ల ద్వారా లీకేజీ అవుతున్నది. వర్షాలు వచ్చి వరదలు భారీగా వస్తే.. ప్రతి రోజు వేల క్యూసెక్కుల నీరు వృదాగా కిందికి పోతున్నాయి. దీంతో రిజ ర్వాయర్ వెలవెల బోతున్నది. నీటి నిల్వ ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల సోమనాద్రి , సత్యసాయి కి విడవాల్సిన నీటిని వదలడం లేదు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య తప్పడం లేదు. శుక్రవారం లెక్కల ప్రకారం జూరాలలో 3 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. అందులో ఒక టీఎంసీ నీరు కేవలం బురదమయంగా ఉంది. మరో టీఎంసీ నీరు ప్రతి రోజు 132 క్యూసెక్కులు ఎండకు ఆవిరై పోతున్నది. ఇక



మిగిలింది కేవలం ఒక టీఎంసీ మాత్రమే. వాటిని మిషన్‌బగీరథకే సరిపోవు. రామన్‌పాడుకు అందించే తాగునీటిని సైతం వదలే అవకాశాలు లేవని అధికారులు చెబుతున్నారు. జూరాల మరమ్మతుల కోసం గత ప్రభుత్వం 11.45 మంజూరు చేసింది.ఇందులో 9.45 కోట్లను స్వప్న కంపెనీ దక్కించుకొని పనులు మొదలు పెట్టలేదు.2021 మొదలు కావాల్సి ఉండగా అప్పటికే వరదలు ప్రారంభం కావడంతో పనులను చేయ లేదు. 2022లో జూన్‌లో మొదలు పెట్టినా అదే నెలలో వరదలు రావడంతో పనులు ఆగిపోయాయి. 2024 ఫిబ్రవరిలో పనులు మొదలు పెట్టాల్సి ఉండగా గాంటీ క్రేన్ సంకేతిక సమస్యల కారణంగా పనులు చేయలేదు.14 నెలల్లో పూర్తి చేయాల్సిన పనులు 19 నెలలైనా

**అధికారుల అలసత్వంతో వరదలు రాకపోవడం తోడయ్యింది.ఈసారి ఆశించిన స్థాయిలో వర్షాలు లేక వరదలు రాలేదు.అందుకే 9.6 టీఎంసీలకు గాను. జూరాలలో ఇక మిగిలింది మూడు టీఎంసీలే. అందులోనూ.. ఒక టీఎంసీ బురద నీరు మరో టీఎంసీ ఆవిరిగా మారుతోంది. మిగిలిన ఒక టీఎంసీ నీరు వదలినా... కాల్వలు తడవడానికే సరిపోతాయి. కాని రిజర్వాయరులో నీళ్లు లేకపోవడం ప్రభుత్వ అధికారుల వైఫల్యంగా చెప్పవచ్చు. నిధులు పుష్కలంగా ఉన్నా... క్రస్ట్ గేట్లను మరమ్మతులు చేయడానికి అధికారులు చొరవ చూపకపోవడంతో ప్రతి రోజు వేలాది క్యూసెక్కుల నీరు బయటకు గేట్ల ద్వారా వెళ్తున్నా...ఏమాత్రం పట్టించుకోలేదు. ఇంత ప్రాధాన్యత కల్గిన జూరాలకు నీటి నిల్వపై ఆందోళనలు వ్యక్తమౌవుతున్నాయి.దీంతో ఇప్పుడు సాగునీటితో పాటు తాగునీటి ఎద్దడి ఏర్పడి పాలమూరు ప్రజలకు దాహం తీరే దారి లేకుండా పోయిందని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.**

పనులు ముందుకు సాగడంలేదు.సాగునీటితో పాటు తాగునీటి అవసరాలను తీర్చే ఇంత పెద్ద ప్రాముఖ్యత కల్గిన ప్రాజెక్టు పట్ల ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ మైనా చొరవ చూపాలని పలు పార్టీలు నాయకులు కోరారు.



## పోలింగ్ సిబ్బంది శిక్షణకు ఏర్పాట్లు పూర్తి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి ఈ నెల 6 నుండి 8 వరకు నిర్వహించబోయే మొదటి శిక్షణా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ. రవి నాయక్ ఆదేశానుసారం శుక్రవారం శిక్షణా కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చల్లని నీరు, ఫ్యాన్లు, దృశ్యశ్రవణ పరికరాలు, డ్యుయల్ డెస్కులు, ఫారం-12 కొరకు ప్రత్యేక కౌంటర్ తదితర వసతులను పరిశీలించారు. శిక్షణా కార్యక్రమం వివరాలు తెలియజేస్తూ... ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు మూడు కళాశాలల్లో శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో 2087 మందికి, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1376 మందికి, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 1344 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు అయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇవ్వనున్నారు. 6,7 తేదీల్లో పీఓ, ఏపీఓలకు, 8 వ తేదీన ఓపీఓలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు, 2355 మంది ఓపీఓ లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణకుగాను 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎన్నికల శిక్షణకు వచ్చే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన ఫారం-12 దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తుతో పాటు నియామకం ఆర్డర్ కాపీ ,ఎపిక్ కార్డు జతపర్చాలని సూచించారు.

## 7 వేల 800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జాతీయా నాయకురాలు మమత

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 7800 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ ఉబ్బకాయలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జాతీయం నాయకురాలు మమత డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్.ఎఫ్ ఐ 41వ జిల్లా మహాసభ తెలంగాణ చౌరస్తాలో ఉన్న రెడ్ క్రాస్ బిల్డింగ్ నిర్వహించిన మహాసభ దగ్గర అమరవీరుల జెండా ఎగరవేసి మహానీయుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్.ఐ జాతీయ నాయకురాలు మమత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపాధ్యక్షుడు ఎస్ఎఫ్ఐ రాములు హాజరై మాట్లాడుతూ సంక్షేమ రంగానికి సంబంధించిన మెస్ బిల్లులు , డైట్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి వారు డిమాండ్ చేశారు.టోకెన్లు ఇచ్చిన వాటికైన బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు. డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.750 కోట్లు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చినా ఇంకా డబ్బులెందుకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలోని వసతి గృహలకు బడ్జెట్ రాక,అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక ,డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారిందనీ ఆమె అన్నారు. దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలేనని,బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదన్నారు. డైట్ బిల్స్ ఇవ్వలేదన్నారు. నాటి ప్రభుత్వ నిర్వాకంవల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, వసతి గృహ టెండర్ దారులు,ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారనీ ఆమె గుర్తు చేసింది.,గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు ఉండడం ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయన్నారు. గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్లో దాదాపు రూ.750 కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని పేర్కొంటూ టోకెన్లు జారీ చేసిందన్నారు. అలాగే మెస్ బిల్స్ కూడా విడుదలకు కూడా టోకెన్స్ ఇచ్చారన్నారు. ఈ కుబేర్‌లో పెండింగ్ లో ఉన్నాయని,కానీ నేటి వరకు నయా పైసా చెల్లించలేదన్నారు.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్రుష్టికి ఈ అంశాన్ని అనేక రూపల్లో తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొస్తామని, ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా చెల్లించడంతోపాటు మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఫీజు రీయంబర్స్ మెంట్, మెస్ బిల్లుల నిధులకు సంబంధించి నయాపైసా చెల్లించలేదనీ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్, అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ,రాధిక నాయకులు నందు, సాయి ,రాము, సరిత ,ప్రసన్న ,శ్రీనాథ్ ,పాలమూరు యూనివర్సిటీ నాయకులు మహేష్ ,దేవా,తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ అసిస్టెంట్లకు రెమ్యునరేషన్ పెంచాలి



మహబూబ్ నగర్ : పది తరగతి స్పాట్ వాల్యూయేషన్లో స్పెషల్ అసిస్టెంట్లకు రెమ్యునరేషన్ పెంచాలని కోరారు. శుక్రవారం స్పాట్ వెలివేషన్ జరుగుతున్న దగ్గర జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందించారు. ప్రస్తుతం250 మరో 25 రూపాయలు కలిపి 270 ఇస్తున్నారని మాకు ఎలాంటి టిఎ,డిఎల్ ఇవ్వడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అది తక్కువ డబ్బుతో స్పాట్ చేయ లేకపో తున్నామని వారు అన్నారు. తక్షణమే మా రెమ్యునరేషన్ విజ్ఞప్తి చేశారు.

## జన జాతరకు తరలిరండి

బాలానగర్ : హైదరాబాద్ తుక్కుగూడ జన జాతర బహిరంగ సభ. విజయవంతం చేయాలని మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం 4 గంటలకు తుక్కుగూడలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మినీ పోస్టల్ ను విడుదల చేయనున్నట్లు ఆయన అన్నారు. బాలానగర్ రాజాపూర్ .జడ్చర్ల .మిడ్జిల్ పలు మండలాల నుండి అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్య పాల్గొనాల్సిందిగా పిలుపునిచ్చారు.

## నేడు బీఆర్ఎస్ నిరసనదీక్ష

బాలానగర్ :రైతన్నల కోసం 6న బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే నిరసనదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు బీఆర్ఎస్ అధ్యక్షులు గౌ శ్రీ కల్వకుంట్ల. చంద్రశేఖర రావు, మాజీ ఎమ్మెల్యే .లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు శనివారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.రెండు లక్షల రుణమాఫీ పై డిమాండ్ చేస్తూ నిర్వహించే నిరసన దీక్ష కార్యక్రమానికి. బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు గౌ శ్రీ డాసి. లక్ష్మారెడ్డి గ విచ్చేయుచున్నారు.కావున ఈ కార్యక్రమానికి జడ్చర్ల నియోజకవర్గం సింగిల్ విండో చైర్మన్లు, వైస్‌చైర్మన్లు,మండల కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళానాయకురాలు,పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు

## బహుజనుల అభ్యున్నతే బాబుజగ్జీవన్ రామ్ ధ్యేయం : ఎమ్మెల్యే



మహబూబ్ నగర్‌లో..

మహబూబ్ నగర్ : బహుజనుల అభ్యున్నతే ధ్యేయంగా తన జీవితాన్ని అర్పించిన గొప్ప యోధుడు,స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, దేశంలో ఉన్నతమైన పదవులను అధిరోహించిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్,టీపీసీసీప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , సిజె బెనహర్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, డాక్టర్ స్యామిల్, డాక్టర్ జె.రాం మోహన్, లయన్ నటరాజ్, రాములు యాదవ్, ఎస్ పి వెంకటేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , అమరేందర్ రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహనీయుల జయంతులు ఘనంగా జరుపుతూ దళితుల సమస్యలు పరిష్కరించకుండా మోసం చేస్తున్నాయని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కుర్మయ్య అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవరావు 117వ జయంతిని సీఐటీయూ ఆఫీస్ లో కేవీపీఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ,టౌన్ అధ్యక్షులు ఆదివిష్ణు,శ్రీను పాల్గొన్నారు .

మహమ్మదాబాద్ : బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడు అని మాజీ



మహమ్మదాబాద్‌లో..



ఎంపీపీ శాంతి రంగ్య, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమ ంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, వేణు గౌడ్, అక్బర్,గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, అంబేద్కర్ అవార్డు గ్రహీత ఈ పవన్ కుమార్, అనంతయ్య గుప్తా,ఉపాధ్యాయులు జనార్ధన్,ఎస్ వెంకటయ్య, గ్రామ స్తులు నాగయ్య,గోపాల్, పత్తి గోపాల్, దస్తయ్య, కృష్ణయ్య,హన్మయ్య పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండలం కేంద్రంలో జాతీయ రహదారి బస్టాండ్ కూడలి వద్ద అంబెద్కర్ సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో చంద్రయ్య, ప్రభాకర , జగదీశ్ , బూర్గుపల్లి కృష్ణయ్య, కుర్వ శ్రీను,అరేళ్ళయాదయ్య, రాం చంద్రయ్య, గలీగూడ యాదయ్య, జగత్ ప్రకాష్, నర్సిములు , రేవలి యాదయ్య, రేడియానాయక్,పెద్దోని రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .

## హస్తం మాదిగల నేస్తం

కాంగ్రెస్ పార్టీ లో చేరిన దండోరా ఉద్యమ కారులు

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

హస్తం మాదిగల నేస్తం అంటూ దేవని సతీష్ మాదిగ, చింత స్వామి ఆధ్వర్యంలో ఉమ్మడి 10 జిల్లాల నుండి మాదిగ దండోరా ఉద్యమానికి చెందిన దాదాపు 100 మంది మాదిగ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు, సీఎం రేవంత్ రెడ్డి గృహం లో పార్టీ ఇంచార్జ్ డిపాదాస్ మున్సి కండువా లు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు, మల్లు రవి, చెంద్రశేఖర్ కూడ కండువాలు కప్పి మాదిగ నాయకులను ఆహ్వానిస్తు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరితో కలసి డా. బాబు జగజీవన్ రామ్ గారి జయంతి ని తన ఇంటి లోనే నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ మాదిగ, చింత స్వామి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీ కి కూడగట్టి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి 10 జిల్లాలకు చెందిన మాదిగ దండోరా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. లౌకికత్వం మంట కలుపుతున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలను గెలువాలని వారు దీమా వ్యక్తం చేశారు. హిందూ ముస్లిం ఐక్యతతో పాలన అందించే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు.




IN THE COURT OF THE
IV ADDITIONAL JUNIOR CIVIL
JUDGE AT MAHABUBNAGAR
O.S. NO. 473 of 2023

BETWEEN :-
The DCCB Ltd.,Mahabubnagar
Rep.by its Chief Exccutive
Officer,
...Plaintiff

And

Dommalapati Venkatachalapathy
...Defendant

To,
Dommalapati Venkatachalapathy
S/o D.Swamy Reddy,C/o Shop
Nos.16 to 22,DCCB Complex,Near Navodaya Institule of Medical Seiences(Hospital),Old Bus Stand Road.Mahabubnagar-509001,
WHEREAS the Plaintiff has filed above suit against you for recovery of Money.The said suit stands posted on 18-04-2024 for your appearance,You are hereby directed to appear before the above Court on said date at 10-30 a.m. either in person or through Advocate,in default the matter will be decided on the material available on record.

//BY ORDER OF THE COURT//

Coansel for Plaintiff
K.PRATAP KUMAR
Krishna Nivas
H.No.1-4-130/A/7/B.
Kamala Nehru Colony,
Bayamma Thoga,
Mahabubnagar-509001,
Telangana State
(Mobile:9848069541)

## బీఆర్ఎస్ నుండి ఇద్దరు కౌన్సిలర్ ల సస్పెండ్



నవతెలంగాణ - ఆత్మకూరు

బీఆర్ఎస్ పార్టీ నుంచి అమరచింత మున్సిపల్ కౌన్సిలర్లు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, సింధూ ను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్, కార్మిక సంఘ నాయకుడు ఎస్ అబ్రహం ఎస్ బాలరాజ్ ప్రసాద్. తెలుగు రమేష్ లు నరసింహులు గౌడ్ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..పార్టీ క్రమశిక్షణ చర్యలో భాగంగా నిన్న జరిగిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానంలో పాల్గొనడంతో పార్టీ ఆదేశాల మేరకు ఇద్దరు కౌన్సిలర్లను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు వారు ప్రకటించారు.

## నేడు తుక్కుగూడ కాంగ్రెస్ బహిరంగ సభ

- మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు



నవతెలంగాణ - వనపర్తి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ లోని తుక్కుగూడలో శనివారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన మరో అయిదు గ్యారెంటీలను తుక్కుగూడ భారీ బహిరంగ సభలో విడుదల చేస్తారని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సభకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ - చిన్నంబావి

మండల పరిధిలోని పెద్ద మార్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో 2000- 2001 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు పెద్ద మారు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణంలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ వారి క్షేమ సంగతులుపంచుకున్నారు.ఇలాంటి కలకాలం స్నేహబంధం తో మెలగాలని అనంతరం ఆనాటి విద్యా బోధన చేసిన గురువులను పూల గుచ్చాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొప్పునూరు రిటైర్డ్ హెడ్ మాస్టర్. బుజ్జి రెడ్డి మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి తన జీవితంతో ప్రాథమిక విద్య అనంతరం ఉన్నత చదువుల కొరకు వెళ్లే విద్యార్థిలకు దశ దిశ నిర్దేశించేది ఉపాధ్యాయులేనని.. పాఠశాల వద్దనే తల్లిదండ్రులు. గురువులు ఆ తర్వాతనే సమాజం అని గుర్తు చేశారు. ఆనాడు ఎవరైతే విద్యార్థులు ఉపాధ్యాయులకు అందుబాటులో క్రమశిక్షణతో ఉన్నారో వారు ఈ రోజు మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు ఆనాడు పాఠశాలకు దూరంగా ఉన్నవారు ఈరోజు జీవితంలో రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారని. ముందు తరాలకు ఇది జ్ఞాపకం ఉండాలని ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని భార్గవి నగర్ నందు శుక్రవారం సాయంత్రం వీరేశలింగం టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఇట్టి సమావేశానికి మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్ మోహన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు వచ్చే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పలు సూచనలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, చెన్నయ్య, రామకృష్ణ, జానకి రాములు, మాసన్న, మండలంలోని టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - వీపనగండ్ల



తుక్కుగూడ లో శనివారం నిర్వహించే కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజా సంక్షేమం కోసం ఐదు గ్యారెంటీలను ఈ సభలో ప్రకటించనున్నారని పేర్కొన్నారు. సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖ ర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, రాష్ట్రకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరవుతున్నారు అన్నారు. సభకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




**చిన్నంబావి :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూతుక్కుగూడలో శనివారం నిర్వహించనున్న కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రజా సంక్షేమం కోసం ఐదు గ్యారంటీ లను ఈ సభలో ప్రకటించనున్నారని తెలిపారు. పార్టీ జాతీయ అధ్య క్షుడు ఖర్గే, అగ్రనేతలు రాహుల్గాంధీ, ప్రియాంక గాంధీ హాజరవు తారన్నారు. ఈ సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్‌లోకి ఎంపిపి చేరిక

నవతెలంగాణ - మదనాపురం

స్వంత బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేకనే కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ తెలిపారు.మదనాపురం మండల ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ,బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు వడ్డే రాములు,మాజీ జిల్లాత రైతు బందు సమితి సభ్యులు కారెడ్డి రవీందర్ రెడ్డి అధ్వర్యంలో మండలంలో ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు,మాజీ ప్రజా ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో దాదాపు రెండు వందల మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అందరూ కష్టపడి వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని తెలిపినట్లు జిఎంఆర్ కోరినట్లు సూచించారన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్



వనపర్తిలో కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి

అంటరానితనం నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం పాటుబడిన గొప్ప సంఘసంస్కర్త బాపు జగ్జీవన్ రాం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బాపు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఆయన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల పాటు పార్లమెంటులో వివిధ మంత్రి పదవులు నిర్వహించి.. ఉప ప్రధానిగా వ్యవహరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రాం గారు అని ఆయన పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుబడిన మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరం సమాజ సమానత్వం కోసం పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి :** స్వాతంత్ర్య ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించడంతో పాటు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐడీఓసీ ఆవరణలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల సందర్భంగా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం నగేష్ తో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీడీడబ్ల్యూవో నుషిత, ఏవో భాను ప్రకాష్, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, జిల్లా అధికారులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి :** మానవసేవయే మాధవసేవగా భావించి ప్రతి ఒక్కరూ సమాజం బాగు కోసం తమ వంతుగా కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ గల ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో గురువారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అనన్యమైనవని కొనియాడారు. ప్రజాసేవ కోసం రాజకీయాలే కాకుండా వ్యక్తిగత సేవ కూడా సమాజానికి ఎంతో మేలు చేకూరుస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సన్నిహితుల మేలుకోసమైనా కొంత సేవ చేసే అలవాటును ఏర్పరచుకోవాలని సూచించారు. అనంతరం ప్రేమ్ టైలర్ నానమోని మన్యం తన వంతుగా చేస్తున్న సమాజ సేవలో భాగంగా ద్విచక్ర వాహనదారులుకు హెల్మెట్ అందజేయడం గొప్ప ఆలోచన అన్నారు. ప్రమాదాల నివారణకై తమ వంతు సాయంగా తమ టైలర్ షాపులో బట్టలు కుట్టించుకున్న ఇద్దరికీ హెల్మెట్ ప్రధానం చేసి వారిలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడం గొప్ప ఆలోచన అన్నారు. అలాగే వాతావరణ కాలుష్య నివారణలో భాగంగా ప్లాస్టిక్ను వాడరాదని కాటన్ సంచులను వాడాలంటూ తమ సొంత ఖర్చులతో కాటన్ సంచులను కుట్టించి వివిధ ప్రాంతాలలో మార్కెట్లలోకి వెళ్లి ఇంట్లోకి సరుకులు తెచ్చుకునే ప్రజలకు కాటన్ సంచులను ఉచితంగా పంపిణీ చేయడం చాలా మంచి విషయమని టైలర్ నానమోని మన్యాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, కదిరే రాములు, చింతకుంట కుర్మయ్య, పరుశురాం, టైలర్లు బ్రహ్మాజీ, జగదీష్, ఎం.డి నయీమ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**వీపనగండ్ల:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజు ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలను అధికారులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ ఆమేర్ పూలమాల నివాళులర్పించారు. మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రావ్ సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు మాజీ ప్రధాని అన్నారు వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాముడు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు:** ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలలో శుక్రవారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం ఉదయం జూనియర్ కళాశాల ముందు ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి ఆయన జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో పట్టణ జగ్జీవన్ రామ్ సంఘము అధ్యక్షులు జానకిరాములు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కిషోర్, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ ,ప్రస్తుత ఎంపీపి బంగారు శ్రీనివాసులు, కౌన్సిలర్లు పోషన్న ,రామకృష్ణ, నాగేంద్రం ,ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.అమరచింతలో.. అమరచింత పట్టణంలో బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన విగ్రహానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ శ్యాంసుందర్ పూలమాల వేయడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏస్ అజయ్ మాట్లాడుతూ.. 1918 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని చంద్వ గ్రామంలో జన్మించారని, 30 ఏళ్లు కేంద్ర కార్మిక కమ్యూనికేషన్ రక్షణ రైల్వే మంత్రిగా పదవులు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు .ఇట్టి కార్యక్రమంలో లక్ష్మన్న ,ప్రభుదాస్ , శాస్త్రి, భాస్కర్, రవి ,తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు:** బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, మాజీ ఉపప్రధాని బాబు జాగ్జీవన్ రామ్ 116వ జయంతి ని పురస్కరించుకొని పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని,బాబు జాగ్జీవన్ రామ్ ని ఉపప్రధానిగా చేసిన ఘనత పార్టీదని జాగ్జీవన్ రామ్,కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా వుండి 8గంటల పని కాలం తో %ఫీ% (ప్రవీడెంట్ ఫండ్) నిధి లాంటి ఎన్నో సంస్కారణలు చేపట్టారని,దేశ ఉపప్రధానిగా ఎన్నో సేవలు చేసారని కొనియాడుతూ, లోక్ సభలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టిన ఘనత పొందిన స్పీకర్ మీరాకుమారి ఈ మహనీయుని కూతురని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ రవీందర్ నాయుడు, నాయకులు విజయ వర్ధన్ రెడ్డి, గంధం రాజశేఖర్, వెంకట్ రాములు, వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్, షకీల్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,కౌన్సిలర్ లు అశ్విని సత్యాన్నారాయణ, అక్కమ్మ, సునీల్ కుమార్, నరసింహ, రాములు, మన్యం, ఎల్లారెడ్డి , వెంకట్ రత్నం నాయుడు, సరేందర్, భరత్ రావు,శివసాయి, సత్యా నారాయణ రెడ్డి,రంగన్న యాదవ్,సహదేవ్,హరి బాబు, అశోక్,రాజగౌడ్,బాల గౌడ్,గణేష్,బొట్టు శ్రీను,గోవిందు, రాజు, షుగ్రీవ్ తదితరులు పాల్గొన్నారు.





ఆత్మకూర్‌లో ...






పెబ్బేర్‌లో ...

# మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలి

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనులు చేయిస్తున్న
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు డిమాండ్

నవతెలంగాణ- వనపర్తి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనులు చేయిస్తున్న మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, కొత్త గ్రామ పంచాయతీ సీనియర్ మేట్ల సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పాలకేంద్రం వద్ద జరిగిన



సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, కొత్త జీపి సీనియర్ మెట్ల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీను నాయక్ ల అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు వనపర్తి జిల్లాలో ఉన్న కొత్త జీపి లలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనులు చేయిస్తున్న సీనియర్ మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఖాళీలు ఏర్పడిన జీపి లో పని చేస్తున్న సీనియర్ మెట్లు, వాచర్లు గా పనిచేస్తున్న వారూ ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సును ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద జరుగుతున్న పనులు సక్రమంగా నిర్వహించాలంటే, క్షేత్రస్థాయిలో ఉపాధి పనులను చేయిస్తున్న కొత్త గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సీనియర్ మేట్లను మరియు ఇప్పటికే ఫీల్డ్ అసిస్టెంట్ల ఖాళీలు ఏర్పడిన గ్రామ పంచాయతీలలో మేట్లుగా పనిచేస్తున్న వారందరినీ తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ కింద పనులు చేయడానికి ప్రతి గ్రామంలో వందలాది మంది కూలీలు తరలివస్తున్న సందర్భంగా గతంలో మాదిరిగా మేట్లను నియమించి, కూలీలందరికీ పనులు కల్పించాలని కోరారు. చెట్ల పెంపకంలో పనిచేస్తున్న వాచర్లకు సంవత్సరం పొడుగునా 250 రోజుల పని కల్పించి వారికి సపరేట్ మస్టర్ కాపీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద గడిచిన 8 వారాల నుంచి పనిచేస్తున్న కూలీలకు ఇప్పటికీ కూలీ డబ్బులు చెల్లించలేదన్నారు. బకాయి పడ్డ ఎనిమిది వారాల కూలీ డబ్బులను తక్షణమే చెల్లించాలని కోరారు. పని ప్రదేశాలలో నీడనిచే టెంట్లు, మంచినీళ్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులోకి తేవాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పని చేసిన 8 వారాల కూలీ డబ్బులు తక్షణమే చెల్లించకుంటే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేలాది మంది కూలీలను సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్ దేవన్న,ఎం వెంకటయ్య, వసీరామ్, శేఖర్, చంద్రమోహన్, వెంకటేష్, మోతిలాల్ వివిధ గ్రామాల మేట్లు, వాచర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బొంత పెడతాం: ఎమ్మార్పీఎస్



నవ తెలంగాణ - ఆత్మకూరు

రేవంత్ రెడ్డి, మల్లికార్జున్ ఖర్గేలు మాదిగ జాతి ద్రోహులు. అని కాంగ్రెస్ పార్టీని భూస్థాపితంచేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు. దండు శ్రీనివాసులు. అరే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యటనలను తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా అడ్డుకుంటాం మాలలతో కుమ్మక్కై మాదిగలను రాజకీయంగా అణిచివేస్తున్న రేవంత్ రెడ్డి ఖబర్దార్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం.పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ మన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.మాదిగల ప్రోత్సలంతోటే రాజకీయంగా ఎదిగానని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి, నీకు అండగా ఉన్న మాదిగ జాతిని అణిచివేయడం ఎంతవరకు సబబు నని,17 పార్లమెంట్ స్థానాల్లో 5శాతం లేని రెడ్లకు 6, 12శాతం పైగా ఉన్న మాదిగలకు జీరో పార్లమెంట్ స్థానాల కేటాయింపులో కాంగ్రెస్ మాదిగలకు, బీసీలకు తీరని ద్రోహం చేసింది అన్ని ,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాదు రెడ్ల ప్రభుత్వమే, మాలల ప్రభుత్వమే అన్ని, రేవంత్ రెడ్డి మాలలకు భయపడి తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని, దళితుల్లో 20% గళ్ళ మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75శాతం గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని.తెలంగాణ లో ఐదు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశాడని అన్నారు.మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ,ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షుడు అజపాగ లక్ష్మణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుముల సోంబాబు, ఎంఆర్పిఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు,దండు రామకృష్ణ, ఆత్మకూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుఎనుముల కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రావ్ సంఘం అధ్యక్షుడు టి జానకి రాములు. మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాసన్న,అమాలి వెంకటన్న. ఏకే కురుమూర్తి, శివకుమార్. గద్వాల శేఖర్. సిద్దు. ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - చిన్నంబావి

మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామస్వామి నూతన గృహప్రవేశానికి హజరైయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యవారిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామస్వామి ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి ,ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్, జంగ బిచుపల్లి యాదవ్, పసుపుల రంజిత్ కుమార్ ,సురేందర్ సింగ్ పెబ్బేటి తేజా రెడ్డి, వడ్డెమాన్ బిచ్చన్న ,గంగారి శ్రీను, జగదీష్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా మాంటిస్సోరి 14వ వార్షికోత్సవం




నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని మాంటిస్సోరి ప్లే వే స్కూల్ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. 10 విద్యార్థులకు వీడ్కోలు సమావేశము ఘన ంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ చదువు విజ్ఞానాన్ని ఇస్తుంది. ఆ విజ్ఞానాన్ని పొందడానికి విద్యార్థిని విద్యార్థులు మానసికంగా సంసిద్ధమైనప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది.కాబట్టి చదువుతోపాటు ఆట, పాట సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థినీ,విద్యార్థులను ఉత్తేజితులను చేస్తాయన్నారు. కాబట్టి మా పాఠశాల యందు కార్యక్రమాన్ని మీ అందరి సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు..మన పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి ఏదైనా ఉంది అంటే అది ఒక్క చదువు మాత్రమే అని ఆయన తెలిపారు..మా పాఠశాల నుండి క్రీడలలో రాష్ట్రస్థాయిలో ఆడి గుర్తింపు పొందినందుకు ఎంతో గర్వంగా మీ ముందు చెప్పుటకు సంతోషిస్తున్నాను. మా పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఇదే విధంగా కొనసాగినట్లయితే పిల్లల్ని ఇంకా ఎంతో గొప్పగా తీర్చిదిద్దుతానని ఆయన కొనియాడారు.పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలతో తమకు ఉన్న అనుభవాల్ని పంచుకోవడం జరిగింది. పాఠశాలను వీడుతున్నందుకు తమ బాధను వ్యక్తం చేయడం జరిగింది. నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఎంతో సంతోషంగా ఆడి పాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం ఏప్రిల్ 06, 2024 www.navatelangana.com



## సీఐటీయూ గ్రామ కమిటీ ఎన్నిక

**ఉప్పునుంతల :** మండలం రాయిచెడులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ హాజరై మాట్లాడారు. నూతనంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ అనుబంధం గ్రామ కమిటీని రాయిచేడులో ఏర్పాటు చేసుకున్నామన్నారు. గౌరవ అధ్యక్షులు చింతకుంట్ల సైదయ్య, రెండోవ గ్రామ అధ్యక్షులుగా ఇంజమూరి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా జబ్బు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు దామర్ల వెంకటయ్య, జబ్బు సత్యనారాయణ, సహాయ కార్యదర్శిలుగా శ్రీనివాసులు, వెంకటయ్య, కోశాధికారిగా చింతకుంట్ల చెన్నయ్య, కమిటీ సభ్యులుగా 20మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 7న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

**కందనూలు :** ఈ నెల 28న సూర్యాపేట జిల్లాలోని ఎస్‌వి.డిగ్రీ కళాశాల మైదానంలో జరగబోయే తెలంగాణ స్టేట్ మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్ కొరకై జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు ఈనెల 7న కల్వకుర్తి సమీపంలోని సీబీఎం కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోలపోగుల స్వాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9866469054, 6281468004 నెంబర్లను సంప్రదించాలన్నారు

## ఎమ్మెల్సీ గోరటి వెంకన్నకు ఎంపీపీ శుభాకాంక్షలు



**పెద్దకొత్తపల్లి :** ఎమ్మెల్సీ గోరటి వెంకన్నకు పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాత్రి హైదరాబాదులోని ఆయన స్వగృహంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనను పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు, పెద్దకొత్తపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి, పెద్దకొత్తపల్లి మండలం మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లోకినేని లక్ష్మణ్ రావు, దేవుల్ తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ వి.సత్యం, గంట్రావ్ పల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్నచర్ల ఎంపీటీసీ డి.రవికుమార్, మంతటి గ్రామ సర్పంచ్ నాగన్న, వి.బాలింగచారీ, జంగం పెద్ద నాగరాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ఊరుకొండ :** మండల కేంద్రానికి చెందిన పోలే చిన్నసుక్కమ్మ(90) అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న యంగ్ డైనమిక్ లీడర్ తలసాని అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5వేలు, ఊరుకొండ యువనేత వంగ సంతోష్ రెడ్డి తన తండ్రి ఆశయ సాధనలో భాగంగా తనవంతు సాయం రూ.3వేలు మొత్తం రూ.8వేలు బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. అలాగే ఊరుకొండపేట గ్రామానికి చెందిన పోలే అంజయ్య(60) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తక్షణ సహాయం కింద రూ.5వేలు, ఊరుకొండ పేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తిరుమని రవీందర్ గౌడ్ తమ వంతు సహాయంగా రూ.3వేలు మొత్తం రూ.8వేలు కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, ప్రసన్న కుమార్, ఎండి.ఖాజా, పరశురాములు, రాములు, సాయిలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో రెడ్డిల పెత్తనం.. బీసీలకు అవమానం

- ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్

**ఊరుకొండ :** ఏళ్ల నుండి బీజేపీని నమ్ముకుని బీసీ నేతలం పార్టీ కోసం పని చేస్తే పట్టించుకోవడంలేదని.. ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నిరంజన్ గౌడ్ నవతెలంగాణతో మాట్లాడుతూ పాతికేళ్లుగా పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పని చేస్తూ కష్టనష్టాలను అనుభవిస్తూ పార్టీలోనే కొనసాగుతూ ఉంటే.. నిన్న మొన్న వచ్చిన వ్యక్తులకే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మమ్మల్ని అగౌరవ పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చేస్తే పార్టీ మనుగడ దెబ్బ తింటుందని ఆయన ఆరోపించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బీసీ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి నిరంజన్ గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఊరుకొండ మండలంలో పార్టీ విషయాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. అనంతరం జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిరంజన్ గౌడ్‌కు మద్దతుగా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన నేతలను పార్టీలు పట్టించుకుని సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. బడుగు బలహీన వర్గాల వారు పార్టీలు జెండాలు మోయడానికి.. ఫ్లెక్సీలు కట్టడానికి గుర్తుకొస్తారు. కానీ పదవులు ఇవ్వడానికే వెనకంజ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాల వారి ఎదుగుదలను పార్టీ అధిష్టానం ప్రోత్సహించాలని ఆయన తెలిపారు.

## 9న ఉగాది కవి సమ్మేళనం

**కందనూలు :** క్రోధి నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని ఈనెల 9న జిల్లా కేంద్రంలో సింగిల్ విండో హాల్‌లో మంగళవారం ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వనపట్ల సుబ్బయ్య, వహీద్ ఖాన్‌లు తెలిపారు. సామాజిక అంశంగా కవులు, కవయిత్రులు ఈ సమావేశానికి హాజరై తమ కవిత్వాన్ని వినిపించాలని వారు కోరారు.

## ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ

**వెల్దండ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో జామే మస్జిద్, మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామ మసూద హబీబ్ మస్జిద్‌లలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఫౌండేషన్ ఎక్సక్యూటివ్ మెంబర్, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వరప్రసాద్ రెడ్డిలు హాజరై ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు ఖజ్జూరా పడ్లను అందజేశారు. కార్యక్రమంలో రషీద్, మన్సూర్, అలీం, మోయినొద్దిన్, సాదిక్, హస్సన్, యూసఫ్, స్థానిక నాయకులు మల్లయ్య, రమేష్ నాయక్, రమేష్ గౌడ్, కొండల్ యాదవ్, లాలూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపిద్దాం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు

**అచ్చంపేట :** నాగర్‌కర్నూల్ ఎంపీగా డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపించుకుందామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ వచ్చారు. వలస వాదిని అయిన మల్లురవిని తరిమి కొడదామని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ వంద రోజులు పూర్తైన రుణమాఫీ చేయలేదన్నారు. ఇది పేదల కాంగ్రెస్ పార్టీ కాదని, రైతులను మోసం చేసే కాంగ్రెస్ అని విమర్శించారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం పొంది, ప్రజలకు, రైతులకు, పేదలకు న్యాయం చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి బనాయిస్తే విషయం తెలిసిన మరుక్షణమే పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగుతామన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మీ అందరి అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రంగినేని అభిలాష్ రావు, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, తదితరులు ఉన్నారు.



## తాగునీటిని అనవసరంగా వృధా చేయవద్దు

నవతెలంగాణ- పెంట్లవెల్లి



మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామాన్ని స్పెషల్ అధికారి విజయ్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఆయనతో పాటు గ్రామ పంచాయతీ సెక్రటరీ అశ్విని మంచాలకట్ట గ్రామంలో తిరుగుతూ పలువురితో మాట్లాడుతూ గ్రామంలోని వివిధ సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటిని వృథా చేసే వారిపై, గ్రామంలో ఫ్లో కంట్రోల్ వాడకుండా నీటిని మోటార్ల సహాయంతో అత్యధిక మోతాదులో వాడుతూ వారి కంటే దిగు ఉన్నవారికి నీరు అందక ఇబ్బంది పడుతున్నారని, ఊరిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు చేరాలంటే అందరూ తప్పనిసరిగా ఫ్లో కంట్రోల్ వాడాలన్నారు. వాడని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నీటిని వృథా చేయరాదని, వేసవికాలం నీరందక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు.

# ఆదర్శప్రాయుడు 'బాబు జగ్జీవన్ రామ్'


కందనూలులో..


కందనూలులో..


నాగర్‌కర్నూల్‌లో..


పెద్దకొత్తపల్లిలో..

నవతెలంగాణ-కందనూలు

ఆదర్శప్రాయుడు 'బాబు జగ్జీవన్ రామ్' అని, మహనీయుల జీవిత చరిత్ర నేటి యువత తెలుసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా పట్టణంలోని పాత కలెక్టరేట్ సమీపంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల కుటుంబంలో పుట్టి అత్యుత్తమ ఉప ప్రధాని స్థాయికి ఎదగడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని మహనీయుల ఆశయ సాధనకు మనందరం పాటుపడాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అనేక మంత్రి పదవులు ఇచ్చినా కూడా ఆ పదవులకు వన్నెతెచ్చిన మహనీయుడని ఆయన కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన భారత అమూల్య రత్న, భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి దిలీపాచారి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించినారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్, స్థానిక నాయకులు, కౌన్సిలర్లు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి సోమి సెట్టి శ్రీధర్, మండల అధ్యక్షుల బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, వెంకటశెట్టి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, ప్రభాకర్, పాండు, లింగారెడ్డి, పాపిరెడ్డి, శ్రీనివాసులు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి :** మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు, ఐఎన్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బంగారు పర్వతాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి మహేందర్, వట్టెం భగవంతు గౌడ్, అంజనేయులు, డాక్టర్ తిరుపతయ్య, వడ్డేమాన్ మ్యాథరి సత్యం, బిజినాపల్లి మిద్దె సూరి, చీర్నం నాగరాజ్, మహదేవున్ పేట్ మాజీ ఉప సర్పంచ్ బాలపీరు, వెలుగొండ తిరుపతయ్య గౌడ్, పరుశరాములు, వెంకటేష్, లట్టుపల్లి యాదయ్య, గుడ్లనర్వ సంజీవ్, లేట్ల బాలస్వామి, మాజీ సర్పంచ్ చందు నాయక్, ఎర్ర రాములు, ఎండి అంజద్, మిద్దె పర్వతాలు, ఎద్దుల శ్రీకాంత్, రమేష్, శేఖర్, బోయపురం సైదులు పాల్గొన్నారు.

**తెలకపల్లి :** స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల యువ నాయకులు రెడ్డపాకుల శివశంకర్, యువనాయకులు ఆర్.శివశంకర్, రాకేష్, శ్రీకాంత్, శివ, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..


తిమ్మాజిపేటలో..

**నాగర్‌కర్నూల్ రూరల్ :** బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ముందున్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జై భీమ్ దీక్ష సమితి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు, దళిత సంఘాల నాయకులు గడ్డం విజయ్, అచ్చంపేట శ్యామ్, గగ్గలపల్లి చంద్రయ్య, కొమ్ము బాలరాజు, రాష్ట్ర దళిత నాయకులు జై భీమ్ దీక్ష సమితి వ్యవస్థాపకులు వంకేశ్వరం నిరంజన్, సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవరపాక బంగారయ్య, కొత్త పరుశరాములు, సీనియర్ నాయకులు వి.విష్ణుమూర్తి, డి.రామచందర్ ఎలక్ట్రికల్, కొత్త గంగాధర్ మాజీ ఎంపీటీసీ, నాగులయ్య నల్లవెల్లి, వై.నిరంజన్, వంకేశ్వరం శ్రీనివాసులు, మిద్దె భాస్కర్, వంకేశ్వరం వెంకటస్వామి, మిద్దె వెంకటయ్య వంకేశ్వరం శివశంకర్, వై.నరేష్, వి.శేఖర్, వి.మోహన్, డి.రమేష్ శ్రీపురం, పి.శేఖర్ టీచర్, పి.బంగారయ్య, తుమ్మల సుగురు, కృష్ణ ప్రసాద్ లింగసానిపల్లి, శ్రావణ్, పరశురాం వసంతపూర్ పాల్గొన్నారు.

**వెల్దండ :** మండ లంలోని రామన్ గడ్డ కాలనీలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ చిత్రం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్, ఈద్దులపల్లి శ్రీనివాస్, అనిల్, ప్రభుదాస్, కిస్టల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లి :** మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ దండోరా జిల్లా అధ్యక్షులు బొల్లె విష్ణు బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

**ఊరుకొండ :** మండల పరిధిలోని గుడిగానిపల్లిలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రాజు మాదిగ, బీజేపీ మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కృష్ణయ్య, రవి, మాజీ వార్డ్ మెంబెర్స్ ఇద్దయ్య, రాములు, జోగ్ శ్రీపతి, రాజు, కిట్టు, భారత్, నాని, ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

**కొల్లాపూర్ :** అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘ సంస్కర్త భారత్ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కేవీపీఎస్ కొల్లాపూర్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనేతకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజు, రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

**తిమ్మాజిపేట :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే మరికల్ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి డాక్టర్ శివరాజ్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, విండో డైరెక్టర్ శ్రీరాములు, వెంకటేష్, దానం జగన్ రాజ్, కాళ్ల రాజు, రాములు, శేఖరు, శ్యామ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి :** టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి యూటీఎఫ్ భవన్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి మండల అధ్యక్షులు పాండయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏ.చిన్నయ్య, వెంకటేశ్వర్లు, బాలరాజు, నెహ్రూ ప్రసాద్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి

- వ్యాకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ

నవతెలంగాణ- తెలకపల్లి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200 రోజుల పని దినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కారువంగలో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని జరుగుతున్న చోట కనీస వసతులు మెడికల్ కిట్లు, టెంటు వంటి కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర కనీస అవసరాలు కూడా సమకూర్చడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు మూడు నెలల నుంచి చేసిన పనికి కూలి డబ్బులు ఇవ్వడం లేదని తక్షణమే అధికారులు స్పందించి పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల కాసన్న, ఉపాధ్యక్షులు జుట్టుక శేఖర్, అలివేల, సహాయ కార్యదర్శి మొగులాలు, లక్ష్మయ్య, జ్యోతి, పరశురాములు, లక్ష్మయ్య, పర్వతాలు, నిరంజన్ పాల్గొన్నారు.



# అంగన్వాడీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్లు భారతి, సుగుణను అక్రమంగా విధుల నుండి తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి మండలంలోని గంట్రావ్‌పల్లిలో కార్మికులతో కలిసి భారతి, సుగుణలను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ వెంకటరమణ అంగన్వాడీలను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలోని కోడేరు మండలం రాజాపూర్‌లో అంగన్వాడీ టీచర్, ఆయా ఇద్దరు గొడవపడ్డారని అంగన్వాడీ సెంటర్లకు సీడీపీఓ తాళం వేశారన్నారు. కొల్లాపూర్ 8వ సెంటర్ అంగన్వాడీ టీచర్ విధులు సక్రమంగా నిర్వహిస్తలేదని ఆమెను తొలగించి అదే సెంటర్ ఆయాకు రూ.20వేల లంచం తీసుకొని ఉద్యోగం ఇచ్చింది. పెంట్లవెల్లి మండల కేంద్రంలో సీడీపీఓ వేధింపుల కారణంగా ఒక టీచర్‌కు పక్షవాతం వచ్చిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంఘటనలు కాబట్టి ఐసీడీఎస్ ఉన్నత అధికారులు ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకుల వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, కార్మికులు పరశురాములు, సాయిరాం, భాగ్యమ్మ, సువర్ణ, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ

నవతెలంగాణ- కొల్లాపూర్

రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ అన్నారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచాలన్నారు. అలాగే రైతాంగానికి రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కానీ నేటికీ అమలు చేయక పోగా బ్యాంకర్లు రైతన్న ఇబ్బందులు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. పింఛన్లు, రైతుబంధు డబ్బులు ఇతర ఏ డబ్బులు ఆకౌంట్‌లో పడినా ఆ డబ్బుల్ని రైతులకు తెలియకుండానే డ్రా చేసి అప్పుకు కట్టు కుంటున్నంటి పరిస్థితి బ్యాంకు సిబ్బంది చేస్తున్నారు. రైతులు ప్రజలు వెళ్లి బ్యాంకు సిబ్బందిని అడిగితే ఇంకా మిగిలిన అప్పు కట్టాలని రైతులను వేధిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పులు తీరక అనేక మంది రైతులు చనిపోతున్నా రైతు రుణమాఫీ మాత్రం ప్రభుత్వం చేయడం లేదన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీని రెండు లక్షల రుణమాఫీ ఇచ్చే తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రైతన్న పంటలకి కనీస మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండి.సలీం, బి.రాజు, రామకృష్ణ, శివశంకర్, సంజీవ్, సతీష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో వచ్చిన ఫలితాలే పార్లమెంటు ఎన్నికలలో వస్తాయి : ఎమ్మెల్యే

**కల్వకుర్తి :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఫలితాలు పార్లమెంటు ఎన్నికలలో వస్తాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014లో క్రూడ్ ఆయిల్ ధరలు డాలర్ 100 రూపాయలకు పైగా ఉన్నప్పటికీ పెట్రోల్ డీజిల్ 70 రూపాయలకే ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. బీజేపీకి ఓటు వేస్తే ఎలాంటి ఉపయోగముండదన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

**- తుక్కుగూడ జన జాతర సభకు భారీగా తరలి రావాలి**

తుక్కుగూడ గ్రామ సమీపంలో ఆరుతన తుక్కుగూడ గ్రామ సమీపంలో ఆరవ తేదీన జరిగే జన జాతర భారీ బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలకు గాని 14 స్థానాలు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సంజీవ్ యాదవ్ తదితరులున్నారు.

**పెద్దకొత్తపల్లి :** శనివారం తుక్కుగుడా రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నూతన విద్యా విధానం రద్దుపై ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కొల్లాపూర్

నూతన విద్యా విధానం రద్దుకై సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.తారాసింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నూతన డివిజన్ కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందన్నారు. సమస్యల సుడిగుండంలో విద్యారంగాన్ని పడేశారన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న నేటికీ సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీల బిల్స్ కాస్మోటిక్ చార్జీల బిల్స్ ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. యూనివర్సిటీలో చదువుతా ఉన్నట్టు విద్యార్థులకు ఫిలోసిప్స్ స్కాలర్షిప్స్ ఇవ్వక విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపైన దృష్టి పెట్టకుండా ప్రైవేటు విద్యారంగానికి భూతమిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్మించడం తగదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కొల్లాపూర్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా తరుణ్ ప్రధాన కార్యదర్శిగా ఏ.శివకుమార్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, భాను ప్రకాష్, నందకుమార్, సహయ కార్యదర్శులుగా నితిన్, మంజునాథ్, సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా కార్తీక్, గణపతి, భైరవ, చంటి, చరణ్, చందు, కార్తీక్, జస్వంత్, శివకుమార్, స్వరాజ్, చందులను ఎన్నుకున్నారు.

## అన్నదానం కొరకు 20వేల ఆర్థిక సాయం

**ఊరుకొండ :** అన్ని దానాలలో అన్నదానం గొప్పదని.. మానవాళికి ఆహారాన్ని అందించే భాగ్యం తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఎంపీటీసీ సభ్యులు కలిమిచర్ల గోపాల్ గుప్తా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొమ్మరాజుపల్లిలో జరిగే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు కలిమిచర్ల గోపాల్ గుప్తా అన్నదానం కొరకు రూ.20వేలు విరాళం అందజేశారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

**బిజినేపల్లి :** మండలంలోని మహాదేనిపేట్ దగ్గర కుమ్మెర గ్రామానికి చెందిన కురువ మల్లయ్య కుమారుడు కనుగండ్ల సంతోష్(42) మమ్మాయిపల్లిలో పెళ్లి వేడుకలకు హాజరై తిరిగి ఇంటికి వస్తుండగా మహాదానిపేట్ దగ్గరలో బైకు అదుపుతప్పి మృతి చెందాడు. స్థానికులు పోలీసుకు సమాచారం ఇవ్వడంతో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి శవాన్ని తరలించారు. ఇతనికి భార్య కూతురు ఉన్నట్లు స్థానికులు తెలిపారని స్థానిక ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.

## వడదెబ్బ తగలకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

- ఏఎన్ఎం నిరంజనమ్మ



**తెలకపల్లి :** ప్రస్తుతం ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉందని ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదంపొంచి ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకో వాలని ఆరోగ్య కార్యకర్త నిరంజనమ్మ, ఉపాధి కూలీలకు ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఆలేరులో ఉపాధి హామీ పనులు నిర్వ హిస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓఆర్ఎస్ పౌడర్‌ను తాగునీటిలో కలుపు కొని సేవించాలన్నారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వడదె బ్బ లక్షణాల గూర్చి వివరించారు. ఎక్కువ సమయం ఎండలో ఉండరాదని విధిలేని పరిస్థితిలో ఎండలో ఉండవలసివస్తే తలపైన రక్షణకై బట్ట లేదా టోపీ ధరించాలన్నారు. వ్యవసాయదారులు ఉదయం 10గంటల వరకు మాత్రమే వ్యవసాయ పనులు చేసుకుని మరల సాయంత్రం 4గంటల తర్వాత వ్యవసాయ పనులకు వెళ్లాలని వడదెబ్బకు గురికాకుండా ఎక్కువగా చల్లని పానీయాలు, నిమ్మరసం లేదా కొబ్బరినీళ్లు మజ్జిగ వంటి ద్రావణాన్ని తీసుకోవాలని దాంతో పాటు ఆస్పత్రిలో లభించే ఓఆర్ఎస్ ద్రావణాన్ని నీటిలో కలుపుకొని సాధ్యమై నన్ని ఎక్కువసార్లు సేవించాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంట నే చల్లని ప్రదేశానికి తరలించి సరైన గాలి వెలుతురు తగిలే విధంగా చర్యలు తీసుకొని తదుపరి దగ్గరలోని ఆస్పత్రికి 108 వాహనంలో తరలించాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తి లక్షణాలు ఒకేసారి తీవ్రమైన జ్వరం, తలనొప్పి, తల తిప్పుట, వికారం, వాంతులు కావడం, విపరీతమైన చెమటలు పట్టడం, చర్మం పొడిగా మారడం, కడుపులో తిప్పినట్లుగా ఉండడం, రెండు మూడు సార్లు విరోచనాలకు వెళ్లడం, నాడీ వ్యవస్థ బలహీన పడడం రక్తపోటు తగ్గడం దాహం వల్ల నాలుక పిడిచక ట్టుకున్నట్లు అవడం శరీరానికి వలసిన నీరు తగినంత లభించక హృదయం మూత్ర పిండాలు మొదలగు సున్నితమైన అవయవాలు తమ తమ పనులు నిర్వర్తించక పోవుట వలన మనిషి చనిపోవడం జరుగుతుందన్నారు. పిల్లలు వృద్ధులు వడదెబ్బ బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శనివారం | ఏప్రిల్ 6, 2024 | www.navatelangana.com

## వరి పంటల పరిశీలన



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని చింతరేవుల క్లస్టర్ పెద్దపాడు గ్రామంలో ఏఈఓ స్వరూప ఉప్పేరు గ్రామంలో ఏఈఓ ఆంజనేయులు వరి పంటలను పరిశీ లించారు.. ఈ సందర్భంగా వరి పండించే రైతులతో నీటి ఎద్దడిపై చర్చించి, ప్రసుతం వరి గింజ గట్టిపడే దశలో ఉందని, పెద్దపాడు, ఉప్పేరు గ్రామ శివార్లలో వరి పంటలను బోర్ల సహకారంతో పండిస్తున్నారని అన్నారు. బోర్లలో నీళ్లు తక్కువగా వస్తున్నాయని ప్రస్తుతం వరి చివరి దశలో ఉందని కనుక ఇంకా రెండు, మూడు వారాల నీటి తడుపు సరిపోతుందని ఏఈఓ లు స్వరూప, ఆంజనేయులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ : భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబుజాగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం బాబు జాగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం : ఎస్పీ



నారాయణపేటటౌన్ :పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఆడాలని, క్రీడలు ఎంతో ముఖ్యం అని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్లో స్పెషల్ పార్టీ పోలీసులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఏ. టీం, బీ. టీమ్ రెండు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఎస్పీ ప్రారంభించారు. 12 ఓవర్ల మ్యాచ్‌లో ఏ టీమ్ 96 పరుగులు చేయగా, బీ. టీమ్ 11 ఓవర్లలో ఛేదించి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ టాస్ వేసి రెండు టీం సభ్యులను పరిచయం చేసుకొని అందరు బాగా ఆడాలని సూచించారు. అనంతరం ఎస్పీ మొదట బ్యాటింగ్ చేసి పోలీసులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఆటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక ఆట పై మక్కువ చూపాలన్నారు. పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ విరామ సమయంలో క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రెట్టింపు ఉత్సాహంతో బాగా పనిచేసి జిల్లాకు పేరు తీసుకురావాలని పోలీసులకు సూచించారు. ఎన్నికల తర్వాత సర్కిల్ పోలీస్ స్టేషన్ల వారీగా స్పోర్ట్స్ మీట్ కండక్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేంద్రుడు, రియాజ్ హూల్ హక్, పీసీఆర్సీ డీఎస్పీ మహేష్, ఎస్బీసీఐ రామ్ లాల్, ఆర్ఐ నరసింహ, ఎస్సై లు భాగ్య లక్ష్మి రెడ్డి, శివశంకర్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే



మరికల్ : శివకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు.. మరికల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం మైనార్టీ సోదరులకు మరికల్ జామియా మసీద్ ఆవరణలో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికారెడ్డి ,వంశీచందర్ రెడ్డి, నారాయణపేట డీసీసీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, సూర్య మోహన్‌రెడ్డి, మహిళా సీనియర్ నాయకు రాలు, వింతమ్మ, మరికల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హరీష్ , మండల అధ్యక్షులు బీ. వీరన్న, యూత్ అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్ రామకృష్ణారెడ్డి, జీ. మల్లేష్, వాడిని నాగరాజు, ఎం రఘు, కష్ పే మల్లేష్ టేషన్ రఘు, ఆనంద్ కుమార్, కాటప్ప, కేడీఆర్, జీ. గోవర్ధన్, మండల ఓబీసెల్ అధ్యక్షులు పెంట మీద సత్యన్నా, 449 భూ బాధితులు. బసాయపల్లి మల్లేష్, తీలేరు రాములు , ఉచోచొల్ల పెద్ద రాములు, వెంకటేష్, నర్సింలు, హరిజన్ తిరుమలయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ. కొండయ్య



మక్తల్ : మక్తల్ పట్టణంలోని బీ.కొండయ్య నివాసంలో బీజేపీ టౌన్ అధ్యక్షుడు బాయికాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అధ్యక్షతన నిర్వహించిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ గత పార్లమెంటు ఎలక్షన్లో డీ.కే.అరుణ ప్రచార కార్యక్రమం ఆలస్యమైనందున సెకండ్ స్థానానికి వెళ్లడం జరిగిందని, కానీ ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో మోదీ హవా నడుస్తున్న సందర్భంగా ఈ సారి పక్కాగా అన్ని విధాలుగా ముందుగానే ప్రచార కార్యక్రమం మొదలుపెట్టామని, పాలమూరు గడ్డ పైన డీ.కే.అరుణ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం ఎన్నికల సమయంలో కేవలం రెండు గంటల సమయం మాత్రమే కేటాయించి బూత్ వైజుగా ప్రతి ఇంటిని వదలకుండా నరేంద్ర మోడీ దేశానికి చేసిన పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు చేరువయ్యేలా చూడాలని అన్నారు. ఈ సారీ దేశంలో ఎన్డీఏ కూటమి నాలుగు వందల పైచిలుకు స్థానాలను గెలవడం ఖాయమని అన్నారు. దేశంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి బూత్‌కు 370 ఓట్లు బీజేపీకి పడేలా పని చేయాలని, ఈ నెల 7న ఆదివారం ఉదయం పది గంటలకు వట్టం రవి ఫంక్షన్ హాల్ లో మక్తల్ బీజేపీ అర్బన్ ,రూరల్ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి డీ.కే అరుణ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్లూరి నాగప్ప, బాల్చెడ్ మల్లికార్జున్, రేణుక నరసింహ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్, శివరాములు, విద్యాసాగర్ బీజేవైఎం అధ్యక్షులు నరసింహ గార్లపల్లి రాజగౌడ్,కృష్ణమూర్తి, రాజు,శేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల పంపిణీ

ఊట్కూర్ : మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని వంశీధర్ రెడ్డికి రక్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని మాజీ ల దగ్గర కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామిరెడ్డి
- ఉపాధి కూలీల సమస్యలపై నేడు ధర్నా

ఊట్కూర్ : ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులను చెల్లించాలని, ఉపాధి కూలీల సమస్యలపై జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రాంరెడ్డి కోరారు. శుక్రవారం సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం బృందం మండల కేంద్రమైన ఊట్కూరు ,పెద్దజట్రం గ్రామ అవ్వ చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కూలీలు నాలుగు వారాల నుంచి ఆరు వారాలు పనిచేసిన ఇప్పటివరకు కూలీ డబ్బులు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని కోరారు. పెద్దజట్రం గ్రామానికి సంబంధించిన కూలీలు గత సంవత్సరం పని చేసిన కూలీ డబ్బులు కూడా రాలేదని బృందంతో వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల వద్ద టెన్ట్ సౌకర్యం లేదని, అలాగే బిల్లుల ఆలస్యం కారణంగా పనిచేయడానికి కూలీలు ఆసక్తి చూయించడం లేదని పేర్కొన్నారు . కూలీలు తీవ్రమైన ఎండల్లో పనిచేస్తున్నప్పటికీ, కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం అధికారుల,ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని అన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలను కూలీలకు చెల్లించాలని, గిట్టుబాటు అయ్యే పనులను కూలీలతో చేయించాలని అన్నారు. అట్లాంటి పనులే ఎంపిక చేయాలని, గతంలో ఉపాధి వేతనం రూ.272/- ఉండగా ఏప్రిల్ మాసం నుంచి రూ.300/-కు పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా ఏ కూలీ కూడా ప్రభుత్వం ప్రకటించిన కొలతల కారణంగా కనీస వేతనాన్ని పొందలేకపోతున్నారని అన్నారు. అందులో 50 శాతం కూడా రాని సందర్భాలు ఉన్నాయన్నారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో జిల్లా అధికారులు ప్రభుత్వ పెద్దలు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఊట్కూరు మండల నాయకులు జోగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి ధర్నాను జయప్రదం చేయండి

- తె.వ్య.కా.సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కు సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయ ప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ కోరారు. శుక్రవారం నారాయణపేట మండలంలోని జలాల్ పూర్, ఏక్లాస్పూర్ గ్రామ శివారు ఊర చెరువులో ఒండ్రు మట్టి తీస్తున్న కూలీలతో సమావేశమై మాట్లాడారు. ఉపాధిహామీ చట్టంలో పనిచేసిన కులీలకు పదిహేను రోజుల్లో డబ్బులు చెల్లించాలని ఉన్నా.. ఎక్కడ అమలు కావడం లేదని పేర్కొన్నారు. కూలీలకు డబ్బులు నెలలు గడుస్తున్న రావడం లేదన్నారు. పని ప్రదేశాలలో నీడలేక కూలీలు వడదెబ్బకు గురౌతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే టెంట్లు, ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పనిప్రదేశాల్లో మంచినీటిని గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ ద్వార అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవ త్సరం చేసిన పనుల పెండింగ్ బిల్లులు, ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచి ఆరు వారాలుగా ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సమస్యలు పరిష్కరించాలని శనివారం కలెక్టరేట్ కార్యాల యం ఎదుట నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల ధర్నా లో కూలీలు అధిక సం ఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి , కూలీలు హన్మంతు, ఆనంద్, వంశి, తిమ్మప్ప,రాంలింగప్ప, నర్శిములు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

- వనపర్తి జిల్లా అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు అమరచింత విజయకుమార్



మక్తల్ : బాబు జగ్జీవన్‌రావమ్ ఆశయాలను కొనసాగిద్దామని వనపర్తి జిల్లా అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు అమరచింత విజయకుమార్ అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి బాబు జగ్జీవన్ రామ్ సంఘం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మక్తల్‌లోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు అమరచింత విజయకుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు గారు భారత పార్లమెంటరీ వ్యవస్థలో అత్యున్నతమైన పదవులు అధిరోహించి అనేక శాఖలకు కేంద్రమంత్రిగా బాధ్యతలు నిర్వహించి పదవులకు వన్నె తీసుకు రావడం జరిగిందని అభిప్రాయపడ్డారు. అనేక సామాజిక ఉద్యమాల నిర్వాహణతో పాటు కార్మిక రంగ చట్టాలను రూపకల్పనలో బాబు జగ్జీవన్‌రామ్ కృషి అనిర్వచనీయం అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ ఆయన సేవలను కొనియాడారు. రాజ్యాంగం లిఖించడంలో అంబేద్కర్ తన శ్రమను ధార పోసినట్టు రాజ్యాంగాన్ని రక్షించడంలో, చట్టబద్ధమైన పాలన నిర్వహణ లో దళిత, పీడిత ప్రజానీకం కు అండగా నిలిచారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య పేర్కొన్నారు. మక్తల్ కేంద్రంలో అనేక దళిత ఉద్యమాల నిర్మాణం ఉన్నదని ఐక్య ఉద్యమాలు నిర్వహణతో భవిష్యత్తు రాజకీయ సమీకరణ మార్పే విధంగా దళిత శక్తి ఎదగాలని వనపర్తి జిల్లా జాతర కమిటీ నాయకుడు పాండు అభిప్రాయపడ్డారు. మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం భారత ఉప ప్రధానిగా సేవలందించి జాతికి ఎనలేని గౌరవం తీసుకొచ్చారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రయాణం చేద్దామని కోరారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు అణగారిన వర్గాలకు ఎనలేని కృషి చేశారని , ఆయన కృషి ద్వారా నేటికీ దళిత ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో ప్రవేశిస్తున్నారని అన్నారు. ఆయన ఆశయంలో భాగంగా కూతురు మీరా కుమార్ పార్లమెంట్ స్పీకర్గా రాణించారని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జె. నర్సిములు మాట్లాడుతూ దళిత చైతన్యం గరిష్టంగా ఉన్నప్పటికీ చట్టసభలలో ప్రవేశంలో పాలనపరమైన విధానంలో తిరుగులేని శక్తిగా దళిత ప్రజా ప్రతినిధులు చలామణి లేనటువంటి సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బాబు జగ్జీవన్‌రాం ఆలోచనలకు అనుగుణంగా నేటికీ సామాజిక సమన్యాయ ఫలాలు అందడం లేదని , దళిత వర్గాల వర్గీకరణ అంశం ప్రధాన సమస్యగా ఉన్నదని, వర్గీకరణ బాబు జగ్జీవన్‌రామ్ సామాజిక సమన్యాయ రిజర్వేషన్ అమలు జరగాలని బాబు జగ్జీవన్ రామ్ ఆకాంక్షించారని గుర్తుచేశారు. నేటికీ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు, ఆలోచనలు, రాజ్యాధికార ప్రయాణంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. టీ-ఎమ్మార్పీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్దాం అన్నారు. ఎమ్మార్పీస్ జిల్లా మాజీ అధ్యక్షుడు జీర్గల్ నాగేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ ఆలోచనలకు అనుగుణంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిర్మాణమైందని మాదిగలు , మాదిగ ఉప కులాలు వర్గీకరణ ప్రధాన సమస్యగా ఉద్యమించాలని కోరారు. ఆ ద్వారా విద్యా,ఉపాధి రంగాల్లో సామాజిక సమన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కర్నిస్వామి , దేవరింటి నర్సింహ రెడ్డి, బలరాం రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కర్రెమ్ కురుమయ్య, కోశాధికారి వి. భీషణ్, ఉపాధ్యక్షులు జుట్లఆనంద్ , ఎలిగండ్ల బా లప్ప, రామనందా, బీఆర్ఎస్ మక్తల్ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, కాంగ్రెస్ నాయకులు కావలి తాయప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు జీర్గాల నాగేష్, వనపర్తి జిల్లా జాతర కమిటీ కార్యవర్గం, బీ ఆర్ ఎస్ ఎస్సీ సెల్ యూత్ నాయకులు జె.సాగర్, చందపూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఉట్కూర్ చెక్ పోస్ట్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు , వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప

నారాయణపేటటౌన్ : పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులు, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప కోరారు.శుక్రవారం శాసన్ పల్లి, శేర్నపల్లి , సింగారం, అప్పిరెడ్డి పల్లి గ్రామాలలో ఉపాధి కూలీలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో కూలీలందరూ హాజరై ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, పర్యటించి కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశాలను పరిశీలించారు పెండింగ్ లో ఉన్న మూడు నెలల కూలీల బిల్లును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కోలతల పద్ధతిని రద్దు చేసి రోజు కూలి రూ.600 రూపాయలు చెల్లించాలని ,ప్రమద భీమ సౌకర్యం రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. ఎండల తీవ్రతలు పెరుగుతున్నప్పటికీ పని ప్రదేశాలలో టెంటు, నీళ్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గడ్డపార, పావుడ ,గంప తదితర పని ముట్లను కూలీలకు ప్రభుత్వమే అందించాలని కోరారు .పనిచేసే సమయంలో కులిల చేతులకి బొబ్బలు వచ్చిన, ప్రమాదం బారిన పడిన కార్మికులకు ప్రథమ చికిత్స కోసం ఫస్ట్ ఎయిడ్ బాక్సులు కూడా అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. సింగారం గ్రామంలో గత నెల ఏప్రిల్ 30న రోజు కొనింటి పార్వతమ్మకు మట్టి పెల్లా ముక్కు మీద పడి తీవ్ర రక్తస్రావం జరిగిందని, ముక్కు నుంచి రక్తస్రావం ఆగలేదని, చివరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం పొందిన తర్వాతనే రక్తస్రావం ఆగిందని , ఇంకా ఆమె వైద్య చికిత్స పొందుతోందని అధికారులు మాత్రం ఆ కూలి ఇంటిని సందర్శించలేదని ఆమెకు వైద్య ఖర్చులు నయా పైసా అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి సందర్శించి బాధితురాలుకు మెరుగైన వైద్యం అందించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక మండల కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 12న ర్యాలీ, సభను విజయవంతం చేయాలి

- బహుజన ఉద్యమ నాయకులు అతికూరు రెహమాన్



గట్టు : మండలంలో ఏప్రిల్ 12న ఉదయం 10 గంటలకు జరిగే అంబేద్కర్ ఆలోచన పండగ ర్యాలీ, సభ విజయవంతం చేయాలని బహుజన ఉద్యమ నాయకులు అతికూర్ రెహమాన్ కోరారు. గద్వాల జిల్లా కేంద్రంలో ఉద యం 10 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభించి కేఎస్ ఈవెంట్ హాల్‌లో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవిత మంతా సమయం ఇచ్చి దేశంలో కోట్లాదిమంది బతుకులను బాగు చేసిం దని, మనం ఆయన కోసం ఏప్రిల్ 12 న ఒక రోజు సమయం కేటాయించి, జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న దళిత, బహుజనులు అన్ని వర్గాల వారు, ప్రజా సంఘాలు ,ఉద్యోగ స్తులు, ఉపాధ్యాయులు, అంబేద్కర్ వాదులు , నాయకులు, ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బల్గెర సునంద్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ జిల్లా కార్యదర్శి సుధాకర్,, గద్వాల మండల అధ్యక్షుడు పూడూరు మహేష్, ధరూరు మండల అధ్యక్షుడు సుద ర్శన్, మండలఇన్‌చార్జి బిసన్న, జిల్లా కార్యదర్శి రేపల్లె లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 2016 హక్కుల చట్టం హామీపై హర్షం

- దివ్యాంగుల రాజ్యాధికారం సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నాగేష్ గౌడ్



ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో 8వ పేజీలోనే 8, 9 అంశాలలో దివ్యాంగులకు స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తూ అదేవిధంగా 2016 హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేస్తామని మేని ఫెస్టోలో హామీ ఇవ్వడం పట్ల దివ్యాంగుల రాజ్యాధికారం సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నాగేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో 1975లో ఐక్యరాజ్యసమితి వికలాంగుల గురించి పార్లమెంటులో చట్టం తేవాలని ఆదేశిస్తే అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం 1982లో వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్ తో పాటుగా నాలుగు నుంచి ఏడు రకాల దివ్యాంగులను గుర్తించడం జరిగిందన్న ఆ తర్వాత 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు శాతం రిజర్వేషన్ తో 14 రకాలుగా దివ్యాంగులను గుర్తించడమైనదని, ఆ తర్వాత 2016లో బీజేపీ ప్రభుత్వం ఏడు శాతం ఉన్న రిజర్వేషన్‌ను నాలుగు శాతానికి కుదించి 14 రకాలు ఉన్న వికాలాంగులను 21 రకాలుగా పెంచడం అయినది అంట బీజేపీ గవర్నమెంట్ గతంలో కాంగ్రెస్ ఏడు శాతం రిజర్వేషన్‌ని నాలుగు శాతానికి కుదించి దివ్యాంగులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. ఎప్పటికైనా దివ్యాంగులకు కాంగ్రెస్ హయంలోనే మేలు జరుగుతుందని దివ్యాంగులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాల్సిన అవసరం ఉందని అన్నారు.

## రేపు ' భారత రాజ్యాంగం' ఒక విశ్లేషణ" పుస్తకం పరిచయ సభ

**కందనూలు :** పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక, సమతా కల్చరల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో 07.04.2024 ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో దొండి లక్ష్మీనారాయణ రచించిన "భారత రాజ్యాంగం -ఒక విశ్లేషణ" అనే పుస్తక పరిచయ సభ నిర్వహిస్తున్నట్లు గుడిపల్లి నిరంజన్,విజయ్ కాంత్, కాసీ దాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల జీవిత అవసరాలు తీర్చే భారత రాజ్యాంగంపై ప్రతి భారతీయుడు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని భారత రాజ్యాంగం లోని అనేక విష యాలను సరళంగాను, స్థూలంగా వివరించే పుస్తకంగా బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా పుస్తక రచయిత, కాన్స్టిట్యూషనల్ అవేర్నెస్ ఫోరం కన్వీనర్ దొండి లక్ష్మీనారాయణ, పెద్దన్న హాజరవుతారని, కవులు, కళాకారులు, ప్రజాస్వామికవాదులు, హక్కుల కార్యకర్తలు, సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | ఏప్రిల్ 06. 2024 | www.navatelangana.com

## మహానంది జాతీయ పురస్కారానికి.. వ్యాయామ ఉపాధ్యాయుడి ఎంపిక



**తెలకపల్లి :** కోలాట కళరంగంలో విశేష కృషి చేసిన మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు మావిళ్ల శేఖర్ మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శుక్రవారం తెలిపారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక , విరాట్ విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ సంయుక్త అధ్వర్యంలో క్రోధి నామ సంవత్సరాది ఉగాది సందర్భంగా తెలుగు వెలుగు ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు-2024 పురస్కరించుకొని తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన మావిళ్ళ శేఖర్ ని ఎంపిక చేసినట్లు తెలిపారు.14 ఏప్రిల్ 2024 ఉదయం 10 గంటలకు త్యాగరాయగాన సభ. కళా వెంకట దీక్షితులు కళా వేదికలో జరిగే తెలుగు వెలుగు ఉగాది మహానం, మయూరి జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్ర మంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. మహానంది పురస్కారానికి ఎంపిక కావడంపై ఆయన్ని మండల ప్రజలు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు.. చర్యలు చేపట్టాలి : కలెక్టర్



**జోగులాంబ గద్వాల :** వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బీ.ఎం సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఎర్రవల్లి మండలం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ తాగు నీటి సరఫరాను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, అధికారులందరూ గ్రామాలలో తిరుగుతూ త్రాగునీటి సమస్యలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. తిమ్మాపురం గ్రామ పంచాయతీ ఎల్లో జోన్ లో ఉందని , గ్రామీణ నీటి సరఫరా వంద శాతం జరగాలన్నారు. చేతి పంపు మరమత్తులను ఈ నెల 7వ తేది వరకు పూర్తి చేయాలని , సింగిల్ ఫేస్ మోటార్స్ వంద శాతం పని చేయాలన్నారు. అత్యవసర సమయంలో వ్యవసాయ బోర్‌లను లీజుకు తీసుకొని మంచినీటి సరఫరా చేయాలని, క్లోరినేషన్ విధిగా చేయాలని సూచించారు . అందుకు అవసరమైన గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, నిధుల కొరత ఉంటే ప్రత్యేక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. గ్రామా పంచాయితిలో మల్టీపర్పస్ వర్కర్లకు వెంటనే వేతనాలు చెల్లించాలన్నారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన రిజిస్టర్లను, క్లోరోస్కోప్ ద్వారా నీటి స్వచ్ఛతను పరిశీలించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో అజార్ మోహినుద్దీన్, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ బీఎం సంతోష్



**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ బీఎం సంతోష్ సూచించారు. అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలో ఆయా గ్రామాల మహిళా ఐక్య సంఘం వీఓ అధ్యక్షురాలు, పాటశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి తరగతి నుంచి ముగ్గురు తల్లులతో (మహిళా సంఘం సభ్యులు) కమిటీలను ఏర్పాటు చేయాలని, ఇకపై పాటశాలల్లో జరిగే సివిల్ వర్క్స్ పనులు కమిటీ తీర్మానం తోనే కొనసాగుతాయని తెలిపారు. ఏపీపీ కమిటీలే పాఠశాల నిర్వహణను పర్యవేక్షిస్తాయన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగు నీరు, విద్యుత్, తాత్కాలిక మరమ్మత్తులకు తగు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ఆరంభం నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులను పూర్తిచేయాలన్నారు. ఆ దిశగా అందుకు అవసరమైన ఎస్టిమేట్ లను తక్ష ణమే అందించాలని పంచాయత్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఏపీపీ కమిటీలు సేవాభావంతో పని చేసి ఆయా గ్రామల్లోని పాఠశాలల్లో విద్యా అభివృద్ధికి కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీఆర్డీఓ నర్సింగ్ రావు, పంచాయతీరాజ్ ఈఈ విజయ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారిని ఇందిరా, జిల్లా సెక్టోరల్ అధికారి హంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుల,మతాలకు అతీతంగా ప్రవీణ్ కుమార్‌కు మద్దతు ప్రకటించాలి

- బీఆర్ఎస్ ఎస్సీ సెల్‌మండల అధ్యక్షులు చింత కురుమూర్తి



**తాడూర్ :** కుల, మతాలకు అతీతగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా ప్రకటించచాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చింత కురుమూర్తి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతు ప్రకటించి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని అన్నారు. ఆయన తన ఉన్నత పదవులను వదులుకొని పేద బిడ్డల కోసం నిరంతరం తప్పిస్తూ ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చేశారని అన్నారు. కులం చూడకుండా తాడూరు మండల మాల మాదిగలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంటనే ఉన్నారని అన్నారు. ఆయన్ని పార్లమెంటుకు పంపిస్తే పేదల గొంతుకై మన సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం కొట్లాడే ఉద్యమ నాయకుడని అన్నారు . కొందరు మాల,మాదిగ అను విడదీస్తూ చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ శేఖర్, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల రాజు , నాయకులు బాలరాజు , వెంకటస్వామి , సైదులు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి .. సిమెంట్ బస్తాలు విరాళం

**వెల్దండ :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం మర్రిగుంత తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న దేశిరామ్ దాదా ఆలయ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ 50 బస్తాలు సిమెంట్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యుడు ఇస్లావత్ విజేష్ నాయక్ , ఇస్లావత్ మంత్రియా బావోజీ , శ్రీను ,పాండు, చందు, వెంకటేష్ , రాం చందర్, తారసింగ్, తావుర్య, పుల్య, నాను, పంతు, శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమిని గెలిపించండి : సీపీఎం

**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**

సంపదను కేంద్రికరించి, ప్రజల మధ్య వివిధ రకాల అంతరాలు, అసమానతలు పెంచిన బీజేపీని ఓడించి, లౌకిక కూటమి ఐన ఇండియా కూటమిని ప్రజలు గెలిపించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీపీఎం రాష్ట్ర నాయకులు ఎం.వీ రమణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో ఈదన్న అధ్యకతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో సంపదను కేంద్రికరించి,ప్రజల మధ్య ఆర్థిక రాజకీయ సామజిక అంతరాలు అసమనతలు పెంచుతున్న బీజేపీని ఓడించి రాజ్యంగా రక్షణకు కట్టుబడ్డ ఇండియా కూటమిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ ప్రజల మధ్య విద్వేషాలు మరింత పెంచే ప్రయత్నం జరుగుతుందని , అందులో భాగంగానే సైనిక్ స్కూల్స్ ఆర్ఎస్ఎస్ భావ జాలం ఉన్నవారికి అప్పజెప్పడం, సీఏఏ, ఎన్ఆర్సీని ఇచ్ఛి తంగా అమలు చేస్తమనడం నిదర్శనం అన్నారు. ఎలక్టరల్ బాండ్ల అవినీతిపై విస్తృత చర్చ జరిగే కొద్దీ,ఇండియా కూటమి బలపడే కొద్ది వివిధ అంతర్జాతీయ సంస్థలు ఆకలి ,దరిద్రం , నిరుద్యోగం , అసమన తలు , పర్యావరణం వం టి అంశాలలో వివిధ సూచికలు బయట పడే కొద్ది కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష ముఖ్యమంత్రులను అక్రమంగా అరెస్టు చేయడం,ప్రతి పక్ష పార్టీ లపై నిరాధార ఆరోపణలు చేయడం రాజ్యాంగ చట్టభద్ద సంస్థలను ప్రతిపక్ష పార్టీల పైకి దాడులు చేపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తాము భువనగిరిలో పోటీ చేస్తు న్నామని తాము పోటీ చేయని స్థానాలలో ఇండియా కూ టమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కరువుతో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని, పంట మద్దతు ధరకు అద నంగా ఎన్నికల వాగ్దానం మేరకు రూ.500 రూపాయలు బోనస్ చెల్లించాలన్నారు. ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసు కున్న పేదలకే పట్టాలు ఇవ్వాలని కోరారు . ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో జూరాలతో పాటు 7 ప్రధాన రిజర్వాయర్ లలో నీరు తగ్గుతున్న నేపథ్యంలో తాగునిటికి తక్షణమే



ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంతో పాటు మిషన్ భగీరథ అధికారులు నిరంతరం తాగునిటీ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 4 మున్సి పాలిటీల పరిధిలో దోమల బెడద విపరీతంగా పెరిగిందని , దీంతో ప్రజలు ఆసుపత్రుల బాటపట్టి తమ ఆదాయాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తపై పన్ను రద్దు చేసి తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, జి.రాజు, పరంజ్యోతి, వీవీ నర్సింహా, మద్దిలేటి, రమేష్ , ఉప్పేర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు ఆదర్శనీయం : కలెక్టర్

**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**

అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ ఆవరణ లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, ముసిని వెంకటే శ్వర్లుతో కలిసి చిత్ర పటానికి కలెక్టర్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ వివక్షత లేని సమాజం కోసం పోరాటం చేశారన్నారు. ఆయన చిన్నతనం నుంచే రాజకీయాలలో రాణిస్తూ అంచె లంచెలుగా ఎదిగి ఉప ప్రధాని స్థాయికి ఎదిగా రన్నారు. చదువుకుంటేనే సమాజంలో గౌరవం పెరుగుతుందని, ఆర్థికంగాను అభివృద్ధి చెంద ేందుకు అవకాశం ఉందన్నారు. ఈయన ఆశయాలు నెరవేరాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని , విద్య మాత్రమే మానవ ప్రగతికి ఏకైక ఆయుధమని







వివరించారు. అంటరానితన్నాని నిర్మూలించి అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు తన జీవి తాంతం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నేటి రోజును యావత్ దేశ వ్యాప్తంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఆయనకు మనం అందించే గౌరవం అన్నారు.ఈ కార్యక్ర మంలో ఏ.ఓ వీర భద్రప్ప , జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ , బీ.సీ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిణి శ్వేతా ప్రియ దర్శిని , డీ.ఆర్.డీ.ఓ నర్సింగ రావు , స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు , జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్ :** జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని కేవీపీఎస్ అధ్వర్యంలో అలంపూర్ మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సదర్బంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి, సీపీఎం మండల కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయాలు దేశానికే ఆదర్శమని, ఆయన ఆశయాలు నెరవేర్చ డంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమ ర్శించారు. జగ్జీవాన్ రామ్ బీహార్ రాష్ట్రంలో చం ద్వాలో దళిత కుటుంబంలో జన్మించారని, ఆయన చిన్న తనంలో తను చదివే పాఠశాలలో విపక్షతను రూపుమాపేడని, శాసనోలంగన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడని ఆయన పలు మార్లు జైలుకు వెళ్లారని అన్నారు.1931 లో కలకత్తాలో బీఎస్ఎ డిగ్రీ పొందారు.1935 వ సంవత్సరంలో భారత రూప కల్పన లో దళితులకు సముచిత స్థానం వుండాలని కోరారని అన్నారు. 1935 లోనే బీహార్ రాష్ట్రంలో శాసన సభకు పోటీ చేసి ఎన్నికయ్యారు. స్వాతంత్రం తర్వాత దేశానికి ఆహార ధాన్యాలు అవసరమని హరిత విప్లవం లో తన వంతు ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. లోక సభ మంత్రిగా ఎన్నికయిన తర్వాత ఆయన కార్మిక మంత్రిగా పనిచేసి కార్మిక హక్కుల కోసం పని చేశారని అన్నారు. అంతేకాక రైల్వే మంత్రిగా కూడా పని చేశారని అన్నారు.1974 నుంచి 77 వరకు నీటి పారుదల శాఖ మంత్రి గా వున్నారని తన రాజ కీయంగా తన జీవిత కాలంలో 52 సంవత్సరాలు రాజకీయ జీవితంలోనే వున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకుడు కె.నాగరాజు, మండల అధ్యక్షుడు వెంకటస్వామి,ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆశన్న,గ్రామ ప్రజలు రాముడు,నరసింహ,నాయుడు,మహెబూబ్ బాషా,శ్రీదర్,మాలిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

**గట్టు :** మండలంలోని బల్గెర గ్రామంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గట్టు మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మనేయులు మాదిగ, బీఎస్పీ గద్వాల ఇంచార్జి యేసురాజు,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బల్గెర ముక్కెరన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొని మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారు తూమ్ డేవిడ్ మాదిగ మా ట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడు,దళిత జన బంధావుడు, సమతావాది,గొప్ప సామాజిక సంఘ సంస్కర్త,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రాం జయంతి ని జరుపుకోవడం గర్వకా రణ మన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ పాత్ర మరువలేనిదని అన్నారు. అణగారిన కులాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన పోరాట దిక్సూచి అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామకృష్ణ, బల్గెర మాజీ సర్ప ంచ్ సామేలు, ఎంజి నర్సింహులు, మారేగళ్ల దేవ దాస్, మాచర్ల తిప్పయ్య, గంగిమాన్ దొడ్డి మాజీ సర్పంచ్ సంతోషమ్మ, సుదర్శన్, సీమోను, యోబు, దేవయ్య, దావీదు, సత్య, ఎవనన్న, ఆనంద్ పాల్గొన్నారు.

**ఉండవల్లి :** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్‌రాం జయంతిని అధికారులు అన్ని కార్యాల్లోనూ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రాల్లోని కార్యాలయాల్లోను ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. బడుగు,బలహీన వర్గాల జీవితాలు వెలుగు నింపేందుకు అనేక సంక్షేమ పథకాలు తీసు కొచ్చి దేశ ప్రజల అభివృద్ధి కోసం పాటుపడ్డారని ఆయన సేవలను కొనియాడారు. తహసీల్దార్ , మండల అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్ , వ్యవసాయ అధికారి కార్యాలయం, ఇంద్ర మహిళ సమైక్య తదితర కార్యాలయాల్లోనూ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్ర ఒలంపియాడ్‌లో విద్యార్థి ప్రతిభ

- అవార్డు పంపిణీ చేసిన రచయిత చంద్రబోస్

**తెలకపల్లి :** మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ప్రపుణ్య 2023-2024 విద్యా సంవత్సరానికి నిర్వహించిన సీ.వీ రామన్ రాష్ట్ర ఒలంపియాడ్ ల్లో అత్యంత ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి మొదటిర్యాంకును సాధించి గురువారం రాత్రి హైదరాబాద్ పంజాగుట్టలోని శ్రీ సత్యసాయి నిలయంలో ప్రముఖ పాటల రచయిత చంద్రబోస్ చేతుల మీదుగా సీవీ రామన్ ఒలంపియాడ్ ప్రతిభ అవార్డును అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేందర్ రావు శుక్రవారం తెలిపారు. ప్రతిభ అవార్డును అందుకున్న విద్యార్థి ప్రపుణ్యను పాఠశాల కర స్పాండెంట్ సురేందర్ రావు, డైరెక్టర్ బాలమణి బచ్చన్న, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల ప్రజలు అభినందించారు.

## కాంగ్రెస్ పై కన్నెర్ర..

- బీఆర్ ఎస్ పాలనలోనూ అన్యాయమే
- వర్గీకరణ పేరుతో బీజేపీ కాలయాపన
- పార్టీలకతీతంగా ఏకమవుతున్న దండోరా నాయకులు
- నాగర్ కర్నూలు జిల్లా మాదిగల ఐక్యవేదిక వెల్లడి



**నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్**

నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలలో ఉన్న మాదిగ సామాజికవర్గ ముఖ్య నాయకులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రముఖ ఫంక్షన్ హాల్లో మాదిగ ఐక్యవేదక ఏర్పాటు చేసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీలకు ఉన్న మూడు రిజర్వుడు పార్లమెంటు స్థానాలలో 2 మాలలకు, 1 ఎస్సీ ఉపకులానికి కేటాయించి,మాదిగ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేసిం దని అధికార కాంగ్రెస్‌ని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి అనేక సభలలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల మాదిగల ఓటు బ్యాంకు ఉన్న ప్పటికీ రాజకీయాల్లో సరైన స్థానం లభించక అభివృద్ధి చెందలేకపోతున్నారని పలు సందర్భాల్లో వాపోయారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగలకు తగు స్థానం కల్పింప చేస్తానని పేర్కొన్నారు. కేంద్రంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే మాల సామాజిక వర్గం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాల సామాజిక వర్గానికి చెందినవారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాలలంతా కలిసి, కుట్ర చేసి ఎస్సీ రిజర్వుడు పార్లమెంటు స్థానాలలో మాదిగ సామాజిక వర్గానికి కేటాయించి నట్లయితే గెలిచి, పార్లమెంటులో సమావేశాలలో ఎస్సీల ఏ బీసీడీ వర్గీకరణ కోసం పాటుబడతారని, తద్వారా ఎస్సీ వర్గీకరణకు బలం చేకూరుతుందని భావించి, తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి ఒక పార్లమెంటు సీటు కూడా కేటాయించకపోవడంలోని ముఖ్య ఉద్దేశం అర్థమవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుట్రలకు కుతంత్రలకు మారుపేరుగా ఉందని, 50 ఏళ్ల క్రితం ఉప ప్రధానిగా పదవి చేపట్టిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామును తదనంతరం ప్రధానిగా కాకుండా కాంగ్రెస్ పార్టీనే అడ్డుకున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ అసెంబ్లీ బీఎస్పీ ఇన్చార్జి కొత్తపల్లి కుమార్, మంగి విజయ్, ఐతోల్ లక్ష్మయ్య, ఎదిరపల్లి కాశన్న ప్రదీప్, పెద్దపల్లి బంగారయ్య వెంకటయ్యలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ :** మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పాల వెంక టయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు వావిళ్ల సంజీవ్ కుమార్ యాదవ్ రూ.3 వేలు, 50 కేజీల బియ్యం సంజీవ్ యు వసేన అధ్వర్యంలో అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ ఉడుత పర్వతాలు యా దవ్ రూ. 5 వేల ఆర్థిక సహాయం, దెందివినోద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పీ. వెంకటయ్య రూ .1 వెయ్యి చొప్పున అందజేశారు. గ్రామ ఉపసర్పంచి జక్కుల యాదమ్మ వెంకటేష్, పర్వతాలు 50 కేజీల బియ్యం చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో తగుల కృష్ణయ్య, జక్కుల రామకోటి యాదవ్, శివ యాదవ్, డీలర్ నరసింహ, నారయ్య , ఎడ్ల రాములు , ఎన్ రామకృష్ణ , పర్వతాలు, కుమ్మరి వెంక టయ్య ,ఉడుత చంద్రయ్య , బుచ్చయ్య, శ్రీరాములు ,శ్యామలయ్య పాల్గొన్నారు.

